# జాబితా బాబితా విడుదల

### మధిర నుండి మల్లు భట్టి విక్రమార్క
### భద్రాచలం నుండి పొదెం వీరయ్య
### మిగతావి మలి జాబితాలో విడుదలయ్యే అవకాశం





**ఖమ్మం, అక్టోబర్ 15(మనం బ్యూరో)ః** కాంగ్రెస్ తొలి జాబితా విడుదలైంది. ఈ జాబితాలో జిల్లా నుండి రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. మధిర నుండి సిట్టింగ్ ఎంఎల్ఏ, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క, భద్రాచలం నుండి సిట్టింగ్ ఎంఎల్ఏ, సీనియర్ నాయకులు పొదెం వీరయ్య పోటీ చేయనున్నారు. వామపక్షాలతో పొత్తు కుదిరినా పోటీ చేసే స్థానాలపై ఇంకా స్పష్టత రాకపోవడంతో మిగతా స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదనేది అర్థమవుతోంది.

**నాలుగో సారి బరిలోకి మల్లు భట్టి విక్రమార్క**

సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క నాలుగో సారి బరిలోకి దిగనున్నారు. గత మూడు పర్యాయాలు పోటీ చేసి గెలుపొందారు. ఎంఎల్ఏ కాకముందు ఎంఎల్సిగా గెలుపొందారు. 2009 నుండి వరుసగా 2014, 2018లోనూ గెలుపొందారు. 2014 వరకు మధిర నియోజకవర్గం కమ్యూనిస్టులకు ముఖ్యంగా సిపిఎంకు పట్టుకొమ్మగా ఉంది. ఆ తర్వాత మారిన రాజకీయాల పరిణామాల్లో భాగంగా మల్లు భట్టి విక్రమార్క గెలుస్తూ వస్తున్నారు. 2009, 2014లో సిపిఎం పోటీ చేసి ఓడిపోయింది. 2018లో సిపిఎం పోటీ చేయకుండా బిఎల్ఎఫ్ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది. ఈసారి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వనుంది. దీంతో భట్టి గెలుపు సునాయాసం కానుంది.

**భద్రాచలంలో రెండో సారి బరిలోకి...**

భద్రాచలంలో రెండోసారి బరిలోకి దిగనున్నారు సిట్టింగ్ ఎంఎల్ఏ పొదెం వీరయ్య. గతంలో ములుగు ఎంఎల్ఏగా పని చేసిన ఆయన గత ఎన్నికల్లో భద్రాచలం వచ్చారు. ఎంఎల్ఏగా గెలుపొందారు. జిల్లాలో పలువురు ఎంఎల్ఏలు అధికార పార్టీలోకి మారినా వీరయ్య మాత్రం పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. మళ్లీ భద్రాచలం నుండి బరిలోకి దిగేందుకు అధిష్టానం టికెట్ కేటాయించింది. ఈ సారీ ఆయన గెలుపు సునాయాసమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల కాలంలో బిఆర్ఎస్ నుండి పొంగులేటి, తుమ్మల బయటకొచ్చి కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా మాజీ ఎంఎల్సి బాలసాని కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరి ముగ్గరికి భద్రాచలంలో పట్టుంది. ఇది పొదెం వీరయ్యకు కలిసి రానుంది. దీంతో పాటు వామపక్షాల పొత్తు కూడా ఉండడం మరొక సానుకూలమైన అంశం.


# మనం



## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 16 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9





## బిఫామ్ అందుకున్న బిఆర్ఎస్ అభ్యర్థులు

### – తొలి విడతలోనే పది మందికి ఛాన్స్
### – ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

ఖమ్మం, అక్టోబర్ 15(మనం బ్యూరో)ః ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బిఆర్ఎస్ అభ్యర్థులు ఆదివారం హైదరాబాద్‌లో కేసీఆర్ చేతుల మీదుగా బిఫామ్ అందుకున్నారు. తొలి విడతలోనే పది మంది అందుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ బి ఫామ్ అందచేశారు. ఖమ్మం నుండి పువ్వాడ అజయ్‌కుమార్, పాలేరు నుండి కందాళ ఉపేందర్‌రెడ్డి, మధిర నుండి లింగాల కమల్‌రాజు, వైరా నుండి బాణోత్ మదన్‌లాల్, సతుపల్లి నుండి సండ్ర వెంకటవీరయ్య, అశ్వారావుపేట నుండి మెచ్చా నాగేశ్వరరావు, ఇల్లందు నుండి హరిప్రియ నాయక్, కొత్తగూడెం నుండి వనమా వెంకటేశ్వరరావు, పినపాక నుండి రేగా కాంతారావు, భద్రాచలం నుండి తెల్లం వెంకట్రావ్ బిఫామ్ అందుకున్నారు. చివరి స్థానంలో అభ్యర్థులను మారుస్తారనే చర్చ ఇల్లందు, వైరాలో ప్రచారం జరిగినా కేసీఆర్ నిర్ణయం మార్చుకోలేదు. తొలుత తాను ప్రకటించిన వారికే బిఫామ్ అందచేశారు. తొలి విడతలోనే అందరికీ బిఫామ్‌లు రావడం పట్ల జిల్లా బిఆర్ఎస్ శ్రేణుల నుండి హర్షం వ్యక్తమైంది.

### భద్రాచలం బిఆర్ఎస్ రెబల్

## అభ్యర్థిగా మానే రామకృష్ణ?

**2009 ఎన్నికలు పునరావతం అవుతాయా....?**

**– ఏజెన్సీలో పట్టున్న నాయకుడిగా గుర్తింపు**


వివరాలు 2లో..


# బిఆర్ఎస్‌కు షాక్



### మాజీ ఎంఎల్సి బాలసాని, కమర్తపు మురళీ, చావా నారాయణరావు గుడ్‌బై
### తుమ్మల, పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక








**ఖమ్మం, అక్టోబర్ 15(మనం బ్యూరో)ః** ఖమ్మం బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీనారాయణ, ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం బాలసాని ఇంటికి తుమ్మల , పొంగులేటి చేరుకుని కాసేపు చర్చలు జరిపారు. పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలసాని ఇంటి వద్ద జరిగిన మీడియా సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరన్నారు ఇప్పటివరకు ఒక ఎత్తు, ఇక నుంచి మరో ఎత్తు అని, ఆట మొదలైందని అన్నారు. కేసీఆర్ మోసం ,దగా మాటలను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు . దళితులకు మూడెకరాల భూమి , దళిత ముఖ్యమంత్రి , టీఎస్ పిఎస్సీ అవకతవకలు , అన్ని దగా మాటలే అని ప్రజలకు అర్థం అయ్యాయని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఎవరు అన్నం తినలేదని, తాను వచ్చిన తర్వాతనే అన్నం తింటున్నట్లుగా చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు . రాష్ట్రంలో శ్రీశైలం ,నాగార్జునసాగర్ , శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ లు కట్టించింది కాంగ్రెస్ కదా ?అని ప్రశ్నించారు. అరాచకపాలనకు చరమగీతం పాడుతామని అన్నారు. మాజీ మంత్రి 2లో..

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని

**పార్టీ మారే విషయం ముందే చెప్పిన 'మనం'**

**భద్రాచలం, అక్టోబర్ 15( మనం న్యూస్):** కాంగ్రెస్ గూటికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ చేరారు. ఆదివారం నాడు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల కాలంలో భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అనేక వడుదురుకులు మధ్య ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు పేరును అధిష్టానం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీలో చేరడం ,ఆ తర్వాత మరల బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయి ఎమ్మెల్యే అభ్యర్థిగా తెల్లం వెంకట్రావుని అధిష్టానం ప్రకటించటం మొదటి నుంచి బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కి నచ్చలేదు...అంతే కాక భద్రాచలం నియోజకవర్గం బాధ్యతల నుంచి బాలసాన్ని తప్పించి, ఎమ్మెల్సీ తాత మధుకి అధిష్టానం అప్పగించారు. దీంతో బాలసాని లక్ష్మీనారాయణ అసహానికి గురై పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఆదివారం తన గురువు అయిన తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే విషయాన్ని మనం దినపత్రిక వారం రోజుల క్రితమే చెప్పడం జరిగింది.

## ఎమ్మెల్యే భద్రాచలం బయోడేటా



పేరు : పోడెం వీరయ్య
తండ్రి పేరు :సమ్మయ్య
పుట్టిన తేది : 02.01.1966
ఆధార్ సంఖ్య : 221862730232
విద్యా అర్హత : ఎం ఏ
ప్రస్తుత చిరునామా : 17-1-80/7, ఖిఖా కాలనీ, భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 507111
శాశ్వత చిరునామా :3-108, తొండ్యాల లక్ష్మీపురం గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్ల
వైవాహిక స్థితి : పెళ్లయింది
భార్య పేరు : పొడెం పద్మ
కొడుకు : పోడెం మధు చంద్ర
కూతురు : పోడెం ప్రియాంక
ఎమ్మెల్యేగా 5 సార్లు పోటీ, 3 మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక
1999(ములుగు), 2004(ములుగు), 2009(ములుగు), 2014(ములుగు), 2018(భద్రాచలం)
ఎంపీటీసీగా మంగపేట మండలం, తెలంగాణ రాష్ట్రం.
సంప్రదింపు నంబర్లు : 9346454325, 9441353388, 9951264761

# భద్రాచలం బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా మానే రామకృష్ణ?

## 2009 ఎన్నికలు పునరావతం అవుతాయా....? - ఏజెన్సీలో పట్టున్న నాయకుడు.



**భద్రాచలం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** భద్రాచలం రాజకీయం వేసవి కాలాన్ని తలపిస్తుంది. భద్రాచలం ఎన్నికలు 45 రోజుల్లో ఉన్నాయి అనగా అధికార పార్టీ బిఆర్ఎస్ ఆదివారం అభ్యర్థులకు బి ఫాం ఇచ్చిన వెంటనే రెబల్స్ నిలుస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన బిఆర్ యస్ సీనియర్ నాయకులు మానే రామకృష్ణ భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిసింది..? భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో మానే రామకృష్ణకు కొన్ని గ్రామాల్లో పట్టు ఉంది. అంతేకాకుండా భద్రాచలం పట్టణంలో అందరితో మంచి పరిచయాలు కలిగి ఉన్నారు. గత ఎన్నికల్లో మానే రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కృషి కోసం ఎంతగానో కృషి చేసిన, పార్టీ తనకు ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన చెందుతున్నారు. అందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా భద్రాచలం నియోజకవర్గంలో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. భద్రాచలం నియోజకవర్గం పరిధిలో మానే రామకృష్ణ కు కొంత మేర ఓటు బ్యాంకు కలిగి ఉంది. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చిన మానే రామకృష్ణకు అధికార పార్టీ ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని ప్రజల్లో, ఆయన అభిమానులు ఆవేదన ఉంది. అందుకనే బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయాలని, అభిమానుల నుంచి వత్తిడి వస్తున్నట్లు గత వారం రోజులుగా తెలిసింది. తన అభిమానుల కోసం బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా మనే రామకృష్ణ పోటీ చేస్తే ఇటు బిఆర్ఎస్ పార్టీకి ,అటు కాంగ్రెస్ పార్టీ కూడా భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఏది ఏమైనా రానున్న రోజుల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరం గా సాగే అవకాశం ఉంది.

# బాలసానితో నడిచే ఆలోచనలో బిఆర్ఎస్ మండల నాయకులు

**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్ ):** చర్ల మండలంలో రోజు రోజుకి రాజకీయాలు మారిపోతున్నాయి. తమ నాయకుడు బాలసాని భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జిగా బి ఎస్ ఆర్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ముఖ్య నాయకుడు బాలసాని, నియోజకవర్గంలోని అణువణువు తెలిసిన సీనియర్ నాయకులు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్ రెడ్డి,తుమ్మల, పొంగులేటి సమక్షంలో చేరడం జరిగింది. బాలసాని పార్టీ మారడంతో ఏమి చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో కార్యకర్తలు ఉన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని ఉన్న ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు ఎన్నో సంవత్సరాల నుండి బాలసానితో కలిసి నడిచిన మండలలా నాయకులు బిఆర్ఎస్ పార్టీలోనే ఉండాలా, లేక తమ నాయకుడితో కలిసి నడవాల అనే ఆలోచనలో పడ్డారు. పార్టీ మారిన బాలసానితో వెళ్లేందుకు ఇప్పటికే మండలంలో వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు రహస్య మంతనాలు జరుపుతున్నట్టు వినికిడి. బాలసాని ని తమ రాజకీయ గురువుగా భావించిన కొంతమంది నాయకులు, కార్యకర్తలు ఆయనతో కలిసి నడిచే ఆలోచనలో ఉన్నారు. ఏది ఏమైనా భద్రాచలం నియోజకవర్గనికి సుపరిచితులు ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకోని మరి పేరుతోపలకరించే నాయకుడు బాలసాని. ఆయన కాంగ్రెస్ పార్టీ వైపు మారడంతో భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావుపై కచ్చితంగా తీవ్ర రాజకీయ ప్రభావం చూపనున్నది. అది ఏ స్థాయిలో ఉంటుందో వేచి చూడాల్సిందే.

# పొదేం వీరయ్య, తెల్లం వెంకట్రావు బలం ... బలహీనతలు



**భద్రాచలం, అక్టోబర్ 15( మనం న్యూస్) :** కాంగ్రెస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోదేం వీరయ్యను అ .ది షా్ట న ం ప్రకటించింది. అటు బిఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావ్ ఆది వారం బిఫామ్ అందు కున్నారు. ఈ నేపథ్యంలో ఇరువురి బలాలు, బలహీనతలు ఒక్కసారి పరిశీలిస్తే...

**పొదేం వీరయ్య బలం...**

- ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా అనుభవం
- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడం
- అందరిని కలుపుకుపోయే గుణం
- భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓట్ బ్యాంక్ కలిగి ఉండటం
- కాంగ్రెస్ లో వర్గ పోరు లేకపోవడం
-ఈసారి గెలిస్తే మంత్రి పదవి వస్తుందని, భద్రాచలం అభివృద్ధి చెందుతుందని ప్రజల్లో భావన
- అధికార పార్టీ ప్రలోభాలు పెట్టినా పార్టీ మారకపోవడం
- సీనియర్ నాయకులు తుమ్మల, పొంగులేటి, బాలసాని కాంగ్రెస్ గూటికి చేరటం
- అధికార పార్టీలోని వర్గ విభేదాలు అనుకూలించే అంశం
- సౌమ్యుడు అనే పేరు-

సోషల్ మీడియాలో దూసుకుపోతున్న ఇన్చార్జులు

**బలహీనతలు.....**

- కొందరికి ప్రాధాన్యత ఇస్తారని, ప్రజలు ఆశించిన విదంగా పథకాలు అందరికీ అందేలా కృషి చేయలేదని విమర్శలు ఉన్నాయి.

## తెల్లం వెంకట్రావు బలం.....



- మంచి వ్యక్తి గా పేరు, డాక్టర్ గా ప్రజలందరికీ సుపరిచితం
- రెండుసార్లు ఓటమి వలన సానుభూతి
- అధికార పార్టీ అండ దండలు, వివాద రహితుడు

**బలహీనతలు......**

- పార్టీలో వర్గ పోరు
- సీనియర్ నాయకులు తుమ్మల, బాలసాని పార్టీ మారటం
- కొందరికి ప్రాధాన్యత ఇస్తారని అపవాదు
- పార్టీలు మారతారు అనే అపవాదు
- అధికారంలో ఉండి కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేదని విమర్శ
- సోషల్ మీడియాలో యాక్టివ్ గా లేకపోవడం

# బిఆర్ఎస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు బాలసాని తనకు మొదటి నుంచి అనుచరుడిగా ఉన్నారని, అందువల్లనే ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చామని అన్నారు . మా ఆహ్వానాన్ని మన్నించి మాతో కల్సి నడుస్తానని అన్నారని, ఇది సంతోషించ దగ్గ విషయమని అన్నారు. గతంలో జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో తిరిగి అదే విధంగా చేసుకుందామని అన్నారు . జిల్లాలో అనేక పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు . అందుకు ప్రజలు ఆలోచించాలని అన్నారు .

**తాతా మధు పుడింగా ? బాలసాని ఫైర్**

ఖమ్మం జిల్లా బీఆర్ యస్ అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు ఏమైనా పుడింగా ? అని బాలసాని ఫైర్ అయ్యారు. ఎక్కడ నుంచి వచ్చారు, అమెరికా నుంచి వచ్చి పుడింగినని చెబితే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ,జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారు. చివరకు తాను అడగకుండానే ఇచ్చిన భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి పదవి కూడా తనకు తెలియకుండానే తీసివేయడం ఎలాంటి న్యాయమో బిఆర్ఎస్ అధిష్టానం చెప్పలేక పోయిందన్నారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఇప్పిస్తానని చెప్పిన మంత్రి పువ్వాడ హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయారు. పార్టీలో తనను ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా ఆగౌరపరచడం ,అవమానపరచడం పై మండిపడ్డారు . తాను ఏ పదవి ఆశించకుండా పార్టీలో పనిచేద్దామని అనుకుంటే కనీస గౌరవమర్యాదలు లేవని అన్నారు. తనదగ్గరకు వచ్చిన మంత్రి పువ్వాడ , ఎంపీ వద్దిరాజుతో అదే చెప్పానని అన్నారు. మంత్రులు కేటీఆర్ ,హరీష్ రావులతో మాట్లాడించారని వారికీ కూడా తనకు జరిగిన అవమానాల గురించి చెప్పానని అన్నారు . తాతా మధుకు ఎమ్మెల్సీ ఉండగా జిల్లా అధ్యక్షులుగా భాద్యతలు అప్పగించారు . గతంలో నిత్యం ప్రజలు కార్యకర్తలతో కళకళలాడే జిల్లా కార్యాలయం ఆయన అధ్యక్షుడు అయిన తర్వాత ఈగలు కొట్టుకుంటుందన్నారు. కార్యాలయం తెరిచినాడోడు లేడు,తాళం వేశారు . రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కార్యాలంకు తాళం వేసి ఉంచేందుకేనా అధ్యక్ష పదవి అని బాలసాని ప్రశ్నించారు.

**కార్పొరేటర్లను కలిసిన తుమ్మల, పొంగులేటి**

బాలసాని ఇంటిదగ్గర నుంచి ఆయన్ను వెంట బెట్టుకొని ఖమ్మం నగరంలోని శ్రీరాంహిల్స్ లో ఉన్న కార్పొరేటర్ కమర్తపు మురళి ఇంటికి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లారు . అక్కడే మాజీ కార్పొరేటర్ చావా నారాయణ ఉన్నారు . పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అనంతరం ఆయన ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. ఆ తర్వాత అల్లీపురంలో ఉన్న సైదుబాబు ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు.

**అలెర్ట్ అయిన పువ్వాడ**

ఖమ్మంలో పలువురు కార్పొరేటర్లు పార్టీ మారుతున్నారనే విషయం తెలియగానే హైదరాబాద్‌లో ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ వెంటనే ఖమ్మం చేరుకున్నారు. అందరినీ క్యాంప్ ఆఫీస్‌కు పిలిపించి మాట్లాడారు. దీంతో పలువురు కార్పొరేటర్లు తామంతా అజయ్ వెంటే నడుస్తామని పేర్కొన్నారు. అందరూ గ్రూప్ ఫొటో దిగారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది.

# కేసీఆర్ మ్యానిఫెస్టోతో విపక్షాలకు గుండెలు గుబేల్

...జిల్లాలో బిఆర్ఎస్‌ను గెలిపించి కేసీఅర్‌కి కనుకగా ఇస్తా.. ... బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** రాష్ట్రాన్ని ఒక ఒడ్డుకు చేర్చిన సీఎం కేసీఆర్ భవితకూ కలకాలం ఎదురేలేని బంగారు బాటలేసేందుకు జన మ్యానిఫెస్టో ను ప్రకటించారని, దీంతో ప్రతిపక్షాల గుండెలు గుబేలుమంటున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. కేసీఆర్ చేతుల మీదగా బీ ఫామ్ పొందిన పువ్వాడ మాట్లాడారు.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, తెలంగాణ ప్రజలకు అంతులేని సంతోషాన్ని కలిగిస్తే , అవకాశవాద, అబద్దాల విపక్షాలకు మాత్రం హార్ట్ స్ట్రోక్ ను కలిగించిందని అన్నారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి కేసీఅర్ కి కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి గడపకు ఏదో ఒక సంక్షేమం అందిస్తున్నమని, నేడు మళ్ళీ కళ్యాణ లక్ష్మీ పెంపు, రైతులకు పింఛన్, రైతు బంధు పెంపు, కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా, మహిళలకు ఆర్థిక తోడ్పాటు, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, ఆసరా పింఛన్ల పెంపు తదితర అనేక మానవీయ హామీలతో కూడిన బీఆర్ ఎస్ మ్యానిఫెస్టో రాజకీయ వ్యవస్థలో మరో నూతన చరిత్రకు నాంది పలికిందన్నారు .అండగా నిలిచి, అద్భుత విజయాల వైపు తెలంగాణను నడిపించిన సీఎం కేసీఆర్ ఇచ్చే హామీలను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. నమ్మించి ముంచే, అరుపులు తప్ప అర్హతనే లేని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మకపోగా, నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పల్లెల్లో, పట్టణాల్లో పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. గులాబీ మ్యానిఫెస్టో ప్రకటన వెలువడగానే, దీపావళి ముందే వచ్చినంత సంబరంగా ఊరూరా పటాకుల మోత మోగిందన్నారు. డిసెంబర్ లో వెల్లడయ్యే తెలంగాణ ప్రజల తీర్పు, కేసీఆర్ ప్రభంజనాన్ని భారతదేశానికి చాటిచెప్పనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వైరా మండలంలో బీఆర్ యస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

పూజలు నిర్వహించిన బీఆర్ యస్ శ్రేణులు



**వైరా రూరల్, అక్టోబర్ 15(మనం న్యూస్):** వైరా మండలంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ అన్ని గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఆలయాల్లో చర్చ్ లలో మసీదు లలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరావు పలు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం ప్రారంభంలో పాల్గొన్నారు. మండలంలో ఎన్నికల ప్రచార ప్రారంభాన్ని గొల్లేనపాడు గ్రామంలో మేడూరు రామారావు కిలారి శ్రీనివాసరావు తో పాటు పలువురు నాయకులు కలిసి మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన పర్యటిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కేసీఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని అన్నారు,సిరిపురం,పుణ్య పురం,నారపనేని పల్లి ,విప్పలమడక,లింగన్న పాలెం,గరికపాడు, దాచ్చపురం ,గన్నవరం,గోవింద పురం ,పాలడుగు, వల్లపురం, అషణగుర్తిఈ, రెబ్బవరం,తాడిపూడి,స్టేజి పినపాక గ్రామలలో ఎన్నికల ప్రచారం ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలలోని బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైరా మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ప్రారంభం



**వైరా టౌన్, అక్టోబర్ 15(మనం న్యూస్):** రామాలయంలో పూజలు నిర్వహించిన బీఆర్ యస్ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఆదివారం వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దేల రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింట ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం 20 వార్డులలో ఉన్న బూత్ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ శ్రేణులు కలిసి ప్రతి వార్డులో పూజలు నిర్వహించి ప్రార్థనలు నిర్వహించి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ,వైరా పట్టణ బిఆర్ఎఫ్ అధ్యక్షుడు మద్దే రవి మాట్లాడుతూ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదర్ లాల్ గెలుపు ధ్యేయంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి వివరించి కారు గుర్తుకు ఓటేసి బానోత్ మదన్ లాల్ ను గెలిపించే విధంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. వైరా నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్న కెసిఆర్ సంక్షేమ పథకాలు ఆగకుండా ముందుకు పోవాలన్నా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలి ,వైరా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా భానోత్ మదన్ లాల్ రావాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అజయ్ అన్న వెంటే మేమంతా..

...ఖమ్మం కార్పొరేటర్ల స్పష్టీకరణ



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ అన్న వెంటే తామంతా ఉంటామని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా తమ స్వేదం చివరి బొట్టు వరకు ఎదురొడ్డి పోరాడి అజయ్ అన్నని గెలిపించుకుంటామని పేర్కొన్నారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఇక్కడ గెలిచేది పువ్వాడ అజయ్ కుమార్‌నేని పేర్కొన్నారు. జై అజయ్ అన్న.. జై బిఆర్ఎస్ అంటు నినాదాలు చేశారు. ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని నినాదాలతో హోరెత్తించారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో కు ప్రజల నుండి ఉప్పొంగిన స్పందన

బాణోత్ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఆర్ఎస్ మేనిఫెస్టో చూసి తెలంగాణ ప్రజలు ఉప్పొంగి పోతున్నారని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించారని ప్రజలకు మరింత చేరువయ్యేలా అన్ని వర్గా ల సంక్షేమం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు, ఆసరా పింఛన్లు 5016 పెంపు, దివాంగులకు పెన్షన్ 6016 రూపాయలకు పెంపు, రైతుబంధు 16000 పెంపు,అరుహులైన మహిళలకు నెలకు 3000,అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు 400 గ్యాస్ సిలెండర్ ,సన్న బియ్యం అందించడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముందుకి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకురాబోతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి మేనిఫెస్టో విడుదల చేసిన కొద్దిసేపటికే ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని అందుకే సంక్షేమం ఆగకుండా ఉండాలన్న అన్ని వర్గాల అభివృద్ధి జరగాలన్న మరలా ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు

## ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా బీ పామ్ అందుకున్న బాణోత్ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 15(మనం న్యూస్):** వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఆదివారం హైదరాబాద్ లో ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా బీఆర్ యస్ పార్టీ బి పామ్ అందుకున్నారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు,మంత్రి కేటిఆర్ కు మరియు ఇతర మంత్రులకు ఎంపీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపీపీ జూకూరి కాంగ్రెస్ లో చేరిక



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు జూకూరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ నియంత పాలనతో విసిగి అనేకమంది నాయకులు, శ్రేణులు కాంగ్రెస్ లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జూకూరి వెంట పెరికసింగారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. వారిలో బొక్క ఇంద్రసేనా రెడ్డి, పెద్ద వీటి లక్ష్మారెడ్డి, బైరిసెట్టి శ్రీనివాసరావు, కందునూరి మల్లేశ్వరరావు, చిమ్మట నర్సయ్య, కందునూరి లక్ష్మీనారాయణ, బాదంశెట్టి శ్రీను, జూకూరి గురునాథం, ఈర్ల వీరబాబు తదితరులు ఉన్నారు.

# అలువు కానీ హామీలతో ఓటర్లను మాయ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

## ...బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు

**ఏన్కూరు, అక్టోబర్ 15(మనం న్యూస్):** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అలువుకాని హామీలిస్తూ ఓటర్లను మాయచేసి మోసం చేసేందుకు యత్నిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు అన్నారు. ఆదివారం ఏన్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ గతంలో ఇచ్చిన ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో హామీలిచ్చి పది సంవత్సరాలు పూర్తయినా కూడా అమలుకు నోచుకోలేదని, మళ్లీ కొత్త పథకాలను ప్రకటించి ప్రజలను మోసం చేద్దామనుకుంటే కేసీఆర్ గారడీ మాటలను నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ ప్రజల నెత్తిపై రూ. 6 లక్షల కోట్ల అప్పు వేశారని మండిపడ్డారు. హైదరాబాద్ లో ఉన్న భూములన్నింటినీ తెగనమ్మి ఉచిత పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ఖజానా ఖాళీ అవడంతో గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలకే దిక్కులేదని, ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్, కేసీఆర్ లు మరికొన్ని ఉచిత హామీలను గుప్పించారని, వీటికి నిధులెక్కడి నుండి తీసుకొస్తారో తెలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మాయమాటలు చెప్పి ఓట్లెయించుకుందామంటే తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలో రోజు రోజుకూ బీజేపీ బలపడుతోందని బీఆర్ఎస్, కాంగ్రెస్ లను పక్కనపెట్టి తెలంగాణ ప్రజలు గోల్కొండపై ఖాషాయా జెండా



ఎగురవేసేందుకు సన్నద్ధమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, ప్రధాన కార్యదర్శులు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, ఉపాధ్యక్షుడు మోరెబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన దేవీ నవరాత్రులు

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 15 (మనం న్యూస్)** ఃదుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఆదివారం అమ్మవారి నవరాత్రులు అంగారంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. కారేపల్లి లో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయం, శివాలయం భక్తమండలి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని శివాలయంలో, కారేపల్లి మెయిన్ రోడ్డు వద్ద దుర్గాదేవి భక్తమండలి, కారేపల్లి క్రాస్ రోడ్ లోని ఎర్రమ్మ తల్లి ఆలయ సమీపంలో గ్రామస్తులతో పాటు మండలంలోని అనేక గ్రామాలలో దుర్గాదేవి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు అమ్మవారు భక్తులకి బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శన మిచ్చింది నవరాత్రులపాటు అమ్మవారు పలు రకాల అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. క్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# ఓల్ క్లాత్ బ్యాంక్ పాత వస్త్రాలు దానం ఇచ్చిన వారికి కృతజ్ఞతలు: లంకా కొండయ్య

**మధిర, అక్టోబర్ 15(మనం న్యూస్):** మధిర పట్టణం లో స్థానిక అజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండ య్య బృందం లంకా సేవా ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తూన్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం నుండి అనేక మందికి కావలసిన వారికి బట్టలు పంపిణి కార్యక్రమం మరియు వివధ దాతలు నుండి దుస్తులు సేకరణ జరుగుతుంది. ఇందులో భాగంగా మధిర పట్టణౌ, మధిర ప్రాంత పరిధి లో అనేక మంది వివిధ దయార్ద హృదయులు దాతలు విశ్రాంతి ఇంజినీరు లెట్ చెడె రామారావు సతీమణి చెడె రాజ్యలక్ష్మి. విశ్రాంత హెచ్ఎం యండ్రపల్లి పద్మావతి కూటింభికులు విశ్రాంత ఉపాధ్యాయులు వి. వి గోపాలరావు,ప్రముఖ ఆర్య వైశ్య కూటింభికులు పల్ల పోతుల భార్గవ్ చిన్నాం ధరణి. కార్పెంటర్ కూటింభికులు రాజులు (చారీ )బ్రహ్మం నాగ భూషణం వెంకట్ కృష్ణా ఐరన్ షాప్ సురేష్ అవదానుల రామకృష్ణశాస్త్రి మేడేపల్లి నాగేశ్వరావు, సత్యసాయి వాలంటీర్ మురళి ఇంకా అనేక మంది దాతలు మంచి సహృదయంతో ఈ బ్యాంక్ కు తెచ్చి బట్టలు దానం చేస్తున్నారు. ఈ బట్టలను ఎవరికి అవసరం వున్నదో వారి దీన పరిస్థితిని బట్టి వారి వద్దకు వెళ్లి ఇవ్వటం కొంతమంది ఇక్కడకు వచ్చి వారికి నచ్చిన బట్టలు తీసుకొని వెళుతున్నారు. ఇలాంటి మానవ సేవే మాధవ సేవగా భావించి వస్త్రదానం అందరు చేయాలి అని లంకా కొండయ్య వివరించారు.





# 37 సంవత్సరాలు తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గడిచిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందోత్సవంలో సమ్మేళనం

**తిరుమలాయపాలెం, అక్టోబర్15 (మనం న్యూస్):** తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత బాల్యమంతా స్కూల్లోనే గడుస్తుంది అలాంటి బాల్య వయసులో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 37 సంవత్సరాల తర్వాత ఒకచోట ఏకమై వారి మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు ఎంతో ప్రేమ అభిమానాలతో చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటూ పలకరించుకుంటూ వారి అనుభవాలను ప్రస్తుతం ఉన్న వారి పరిస్థితిని ఒకరినొకరు తెలుపుకుంటూ ఎంతో ఆనంద పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది కూసుమంచి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో 85 86 పదో తరగతి చదివిన విద్యార్థులు అంత ఏకమయ్యారు 37 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులు కలవటం వారి మనసులో ఉన్న భావాలను ఒకరినొకరు పంచుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు మొదట అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎంతో ఘనంగా సన్మానించిన అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గత మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు కొందరు అప్పటి చదివిన విద్యార్థులు కుటుంబంతో సహా హాజరై సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామారావు విశాలక్ష్మి పి ఈ టి సత్తిరెడ్డి క్రాఫ్ట్ టీచర్ బుచ్చిరెడ్డి విద్యార్థులు డి వి రమణ ఏ వీరస్వామి జి దుర్గయ్య బానోతు రాంబాబు కూరపాటి సుధాకర్ ఏ వెంకటేశ్వర్లు సిహెచ్ రమేష్ వెంకయ్య భగవాన్ దాస్ శ్రీనివాస్ రెడ్డి పప్పుల శ్రీనివాసరావు అంతోటి వెంకన్న వెంగళరావు నరసింహారావు మందులు వీరస్వామి మందుల ఎల్లయ్య లతా రాధా సావిత్రి సులోచన పాల్గొన్నారు



### 45వ డివిజన్ లో పువ్వాడ అజయ్ ను గెలిపించాలని ప్రచారం



**ఖమ్మం, అక్టోబర్ 15(మనం న్యూస్):** బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ 45వ డివిజన్ మామిళ్ళగూడెం సాయిబాబా గుడిలో పూజలు నిర్వహించారు. 45వ డివిజన్ కార్పొరేటర్ బడిగం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు జక్కుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ ఈ ఐదు సంవత్సరాలలో మూడు వేలకోట్లతో ఖమ్మం ను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారని అన్నారు. ఖమ్మం చరిత్రలో ఇంత అభివృద్ధి చేసిన ఘనత పువ్వాడ అజయ్ దేనని అన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనలతో అభివృద్ధి తో దేశంలోనే తెలంగాణ ను ప్రధమ స్థానంలో నిలిపారని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి మూడోసారి అవకాశం కల్పించి బీఆర్ఎస్ ను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో బీసీ సెల్ నగర సహా కార్యదర్శి జక్కుల వెంకటరమణ, డివిజన్ అధ్యక్షులు గుమ్మడివేల్లి శ్రీనివాస్, కార్యదర్శి వల్లూరి విజయ్, మేడారాపు ఆదినారాయణ, కంబాల శ్రీనివాసరావు, రాజేశ్వరి, వసంత, కవిత, ఇక్బాల్, దామోదర్ రెడ్డి,మేన మహేష్, అనూప్, చంద్రకాంత్, కందుకూరి మహేష్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి గ్రీవెన్స్‌డే రద్దు

**ఖమ్మం, అక్టోబర్ 15(మనం బ్యూరో):** ఎన్నికల షెడ్యూల్ విడుదల దృష్ట్యా నేడు (సోమవారం) నిర్వహించే గ్రీవెన్స్ డే రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంబంధ విధుల్లో అధికారులు నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్ డే ను రద్దు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజలు గమనించి, నేడు నూతన కలెక్టరేట్ కి గ్రీనెన్స్ విషయమై రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కోట మైసమ్మ ఆలయంలో వైభవంగా ప్రారంభమైన దేవి నవరాత్రులు



**కారేపల్లి రూరల్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఉసిరికాయల పల్లిలోని శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ, పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ ఆదివారం నుండి 23వ తేదీ సోమవారం వరకు అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుపబడునని తెలిపారు. భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కొండకింది వేణుగోపాలచార్యులు, అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ ,సాయిరాం శర్మ, సర్పంచ్ బానోత్ బస్సీలాల్, జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్ చౌహాన్, లలిత్ సాయి పర్సా, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమావేశం

**ఎర్రుపాలెం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** మండల పరిధిలోని మామునూరు గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌడేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని మాట్లాడారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు 1) మహాలక్ష్మి మహిళలకుప్రతి నెల 2,500 ,500రూ లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం2) రైతు భరోసాప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15,000రూ,వ్యవసాయ కూలీలకు 12,000రూ,వరి పంటకు 500రూ బోనస్3) గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 4) ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు, ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం5) యువ వికాసంవిద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు,, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్6) చేయూత 4000 నెలవారి పింఛన్,10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ,నిరుద్యోగులకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేసే పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ₹ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,



ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి, బండారు నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమోలు కృష్ణారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి, మధిర అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, బెజ్జం శ్రీకాంత్, మండల, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష మండల కాంగ్రెస్ నాయకులు వెజండ్ల సాయి కుమార్, యన్నం పిచ్చిరెడ్డి, శీలం వెంకట రామిరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, బుర్రా నారాయణ, సగ్గుర్తి వెంకట నారాయణ, సామినేని హనుమతురావు, కంచర్ల వెంకట నర్సయ్య, దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ శ్రీనివాసరావు, వెర్రి వెంకట రావు, గూడెటి బాబురావు, వెజండ్ల శ్రీనివాసరావు, మేరీ చెన్నయ్య, పసుపులేటి వెంకట నారాయణ, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, పిల్లి బోసు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నంద్రు జనార్దన్, దేశపోగు రోశయ్య, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ సుధాకర్, నందిగం సందీప్, మేకల రమేష్, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు, గంటా తిరుపతమ్మ, రజియా బేగం, సర్పంచ్ లు, వేమిరెడ్డి అనురాధ, వడ్లకుంట పద్మ, యరమల వెంకట రెడ్డి, బూసిపల్లి వెంకట రెడ్డి, తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో సంబరాలు

### – బిఫాం ఇచ్చినందుకు సిఎంకు కృతజ్ఞతలు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (మనం ప్రతినిధి):** బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆదివారం కొత్తగూడెంలో ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ తరపున ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుకు సీఎం చేతులమీదుగా బిఫాం ఇచ్చినందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిఎం కెసిఆర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుకు బిఫాం ఇచ్చిన సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్కు చూచి చేరుకుని టపాకాయలు కాలుస్తూ, స్వీట్లు పంచుకోని జై కేసీఆర్, జై కేటీఆర్, జై వనమా అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల దిమ్మతిరిగే పోయేలా ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదలతో రాష్ట్రంలో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందు బరిలో టీడీపీ

### ... టిడిపి కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ

**ఇల్లందు, అక్టోబర్ 16 (మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో ఇల్లందు నుండి టిడిపి పోటీ చేస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఇల్లందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యే అభ్యర్థిని త్వరలోప్రకటించునున్నామని వారు తెలిపారు. ముద్రగడ వంశీ, టేకులపల్లి నుండి గుడిపూడి మోహనరావు,ఇల్లందు నుండి పాలమాలు బాలకృష్ణ, భయ్యారం నుండి కోటేశ్వరరావు, ఇల్లందు మండలం నుండి కారు నర్సన్న, గార్ల నుండి పిడమర్తి రమేష్, కామేపల్లి నుండి కోమినేని సత్యనారాయణ మండల బాధ్యులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గంలో బలంగా ఉందని, గతంలో ఇక్కడ ఏమ్మెల్యే గా గెలిచామని అన్నారు. అలాగే రెండు సార్లు రెండో స్థానంలో నిలిచామని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని, ఈ ఎన్నికల్లో బరిలో ఉంటున్నాం అని, ఆ దిశగా మా కార్యాచరణ ఉంటుంది అని వివరించారు. ఇప్పటికే ఆశవహుల పేర్లను రాష్ట్ర పార్టీకి పంపించామని తెలిపారు. ఆశవాహులు టేకులపల్లి నుండి వాసం విజయ, ఇల్లందు మండలం నుండి విద్యార్థి సంఘాం రాష్ట్ర నేత చాందావత్ రమేష్ బాబు, గార్ల నుండి లక్ష్మియ్య కామేపల్లీ నుండి బానోత్ రమేష్ ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



చాందావత్ రమేష్ బాబు,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రాజేందర్ గౌడ్,శ్యామ్ తీవరి, అయ్యారి నాగరాజు, కొబ్బరి శివ,మోహన్ లోద్,రాంగోపాల్ లోద్,దేశవత్ శ్రీహరి, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, వినీత్,శ్రీవేద్ తదితరులు పాల్గొన్నారు...

## గిరిజనుల ఆశీస్సులతో వైరా బరిలో

### – దేవిలాల్ నాయక్



**కారేపల్లి రూరల్, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల ఆశీస్సులతో వైరా నియోజకవర్గంలో పోటీ చేస్తానని బంజారా జెఎసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూక్య దేవిలాల్ నాయక్ తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని రేలాకాయలపల్లి గ్రామంలో బంజారా నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి గా వైరా నియోజకవర్గంలో నామినేషన్ వేసినట్లు తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి రాములు నాయక్ కోసం నామినేషన్ ఉపసంహరించుకొని రాములు నాయక్ గెలుపుకోసం కృషి చేశానన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకునిగా నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో అండగా ఉన్నానన్నారు. వైరా నియోజకవర్గంలో అత్యధికంగా లంబాడా ఓట్లు ఉన్నా అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రాధాన్యత ఇవ్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. గిరిజన రిజర్వేషన్లను పది శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన బిల్లు పెండింగులో ఉండటం వలన గిరిజనులు నష్టపోతున్నారన్నారు. జిఓ నంబర్ 3 ను సుప్రీంకోర్టు కొట్టివేయటంతో ఏజన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదని దేవిలాల్ నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ స్థానికులకు టిక్కెట్ ఇవ్వకుండా ఇతర నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకు టిక్కెట్ కేటాయిస్తే స్థానికుడిగా గత పదేళ్లుగా బంజారాలకు సేవచేస్తున్న నేను పోటీలో ఉంటానని స్పష్టంచేశారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్ననాని ఆశీర్వదించాలని దేవిలాల్ నాయక్ బంజారా సమాజాన్ని కోరారు.

## అన్నివర్గాలకు ఆమోదయోగ్యంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో...



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 15(మనం న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించడంతో మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని, పేద,సాదా, మధ్యతరగతి, ప్రజలకు ప్రయోజనాత్మకంగా, ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగకరంగా మ్యానిఫెస్టో అని తయారు చేశారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు, భారత రాంబాబు, మామిళ్ళపల్లి పెద్ద లక్ష్మణరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, వీరబోయిన అప్పారావు, భూపతి నరసింహారావు , అచ్చిన రామకృష్ణ , లక్ష్మణ,తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి 'మన కొత్తగూడెం – మన కామేష్' కార్యక్రమం

## – బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (మనంప్రతినిధి):** నేటి నుండి బీఎస్పీ ఆధ్వర్యంలో మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమం ప్రారంభించబోతునట్లు బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం బిఎస్పీ అభ్యర్థి ఎర్రా కామేష్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటి చేస్తున్న యెర్రా కామేష్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం నుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. తొలుత పాల్వంచ పెద్దమ్మ గుడిలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని బీఎస్పీ పార్టీ గెలుపు అవశ్యకతను వివరిస్తారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ఆదివారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే 50 రోజులు అత్యంత కీలకమైనవి అని నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేస్తే విజయం సాధించడం సులభమని ఉద్బోధించారు. ప్రజలు కూడా స్థానికులకే ప్రాధాన్యత ఇస్తారని, కేవలం ఎన్నికల సమయంలో వచ్చే పొలిటికల్ టూరిస్ట్ లను నమ్మరని గుర్తు చేశారు. గత 5 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఏకైక పార్టీ బీఎస్పీ



మాత్రమేనని ఖచ్చితంగా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, మండల అధ్యక్షురాలు కాటబోయిన వసుంధర, యర్రంశెట్టి రాజేశ్వరీ, మంజు, పద్మ, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సీటు పొత్తు విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలి

## ...కాంగ్రెస్ నాయకుల విన్నపం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నీ కాదనీ సిపిఐ పార్టీకి ఇవ్వడం వలన గెలిచే కాంగ్రెస్ టికెట్ నీ చేతులారా బి అర్ యస్ కి ఇచ్చినట్టు అవుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉందని, అధిష్టానం పునరాలోచన చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గం ఒక్కటే జనరల్ సీటు, ఈ ఒక్క సీటు అయినా బీసీ కోటాలో ఇవ్వాలని, బీసీ సామాజికవర్గం ఓటు బ్యాంక్ ఎక్కువని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఇవ్వని పక్షాన ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పది సీట్లు నష్టపోయే పరిస్థితి ఉందని, కాంగ్రెస్ పార్టీకి సీటు కేటాయించని పక్షాన మండల పట్టణ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టానం ఈ విషయంలో పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ




గులాం మతిన్, బీసీ సెల్ నాయకులు పొంచాల నాగభూషణం, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఖాదర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిపాక సత్యనారాయణ, మాన్ సింగ్,మొద్దు శీను తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు...

**కరకగూడెం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీఅధినేత కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అన్నీ వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు.అదివారం కరకగూడెం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం మూడోవ సారి అధికారంలోకి రావడం ఎన్నికల మ్యానిఫెస్టో నిదర్శనమని అన్నారు.కేసిఆర్ మ్యానిఫెస్టోతో కాంగ్రెస్,బిజెపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతు న్నాయని సూచించారు.పినపాక గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి,రేగా కాంతారావు మంత్రిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళలకు,రైతులకు,యువతకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుడ్ల రంజిత్,చిట్టి సతీష్,కటకం లెనిన్,పోగు



వెంకటేశ్వర్లు,సయ్యద్ ఫజల్ హుస్సేన్,యలగొండ శ్రీను,గొగ్గల నాగమణి,కల్లూరి బాలయ్య,గోగు వెంకన్న,యలగొండ వెంకట్,గిద్దె సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లం వెంకట్రావ్ ని సన్మానించిన వద్దిరాజు రవీంద్ర, తాత మధు

**భద్రాచలం, అక్టోబర్ 15( మనం న్యూస్):** హైదరాబాదులో భద్రాచలం నియోజకవర్గం ఎలక్షన్ ఇన్చార్జిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత. మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి స్వగృహంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు కలిశారు. బిఆర్ఎస్ నుండి బీఫామ్ తీసుకున్న సందర్భంగా తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించారు. వారితోపాటు భద్రాచలం మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, ఉపాధ్యక్షులు రత్నం రవమాకాంత్,చింతాడి .చిట్టిబాబు, ఎండి నవాబు, జాయింట్ సెక్రటరీ బొంబోతుల రాజీవ్,రత్నం. రజినీకాంత్ , రమేష్ గౌడ్,



తాండ్ర నరసింహారావు, యూత్ అధ్యక్షులు గాడి విజయ్ యూత్ కార్యదర్శి ఆకుల వెంకట్,యూత్ ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, కోశాధికారి మాచినేని భాను, సంయుక్త కార్యదర్శి ఎండి సుభాని, బందారు అజయ్,చర్ల మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి కార్మికులకు లాభాల బోనసు చెల్లించాలి

## ...ఎన్నికల కోడ్ పేరా వాయిదా వేయటం సరికాదు
## ...కాంట్రాక్టు కార్మికులకు బోనసు ఇవ్వాలి
## ...జిఎల్ బికే ఎస్ ప్రధాన కార్యదర్శి సీతా రామయ్య

**ఇల్లందు, అక్టోబర్ 16 (మనం న్యూస్):** 2022–23 సం.రానికి సింగరేణి కార్మికుల కష్టార్జితంతో సాధించబ డిన లాభాల నుండి 32 శాతంబోనసును ఈనెల 16న చెల్లిస్తామని యాజమాన్యం ప్రకటించిందని, ఈ నెల 4న యాజమాన్యం చేసిన ఈ ప్రకటనకు ఎన్నికల కమిషన్ 9న విడుదల చేసిన ఎన్నికల కోడ్‌కు ఎంత మాత్రం సంబంధం లేనిదని ఇల్లందు జి ఎల్ బి కే ఎస్ ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య పేర్కొన్నారు. కార్మికుల వేతనాలు, అలవెన్సులు, బోనసు, గ్రాట్యూటి లాంటివి సహజసిద్ధమైన పారిశ్రామిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలన్నారు. సింగరేణి యాజమాన్యం లాభాల బోనస్ చెల్లించకుండా ఎన్నికల కోడ్ ను అడ్డం పెట్టుకోవడం సరైనది కాదన్నారు. ఈ నెల 16న చెల్లించాల్సిన లాభాల బోనసు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న గని కార్మికులకు యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ నిరాశను కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ ను ఇష్టూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న దని వెంటనే బోనసు చెల్లింపు నిలిపివేత సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు బోనసు చెల్లించడానికి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# దేవీ నవరాత్రి మహోత్సవాల్లో ప్రముఖులు...



**బూర్గంపాడు, అక్టోబర్ 15(మనం న్యూస్):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ లో గల బసప్ప క్యాంపు నందు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి .ఈ సందర్భంగా దుర్గామాతను దర్శి దర్శించుకున్న ప్రముఖ ఐ టి సి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ లక్ష్మి దంపతులు,ఐటీసీ హెచ్ ఆర్ జి యం చెంగల్ రావు, ఐటీసీ కాంట్రాక్టర్ జలగం చంద్రశేఖర్,మాజీ సోసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి టివి5 రిపోర్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు... ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి గోత్రనామార్చనలు కావించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆరవ సంవత్సరం బసప్ప క్యాంపులో 9 అడుగుల బతుకమ్మ ఏర్పాటు చేసుకొని రోజు సాయంత్రం బతుకమ్మ వద్ద ఆటపాటలు జరుగుతున్నాయి. అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యేక పూజలు జరిగాయి.

# పినపాక నియోజకవర్గం బరిలో జనసేన

**బూర్గంపహాడ్, అక్టోబర్ 15 (మనం న్యూస్):**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ జనసేన పార్టీ కూడా పోటీ చేస్తుందని పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కొసన అంకబాబు తెలిపారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా జనసేన పార్టీ బలంగా ఉంది. చిరంజీవి అభిమానులతో పాటు జనసేన అభిమానులు కూడా భారీగా వున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జీరో పాలిటిక్స్ పట్ల ప్రజలు ఆకర్షణ అవుతున్నారని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిపార



# బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సంబరాలు



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 15 (మనం న్యూస్)**: రైతాంగానికి, సామాన్య ప్రజానీకానికి, మహిళా సంక్షేమాన్ని ఆదరిస్తూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు డప్పులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ని గెలిపించేందుకు కారు గుర్తుపై ఓటు వేయాలని జై బీఆర్ఎస్ జై సండ్రా నినాదాలతో ర్యాలీ నిర్వహించి, బాంబులు కాల్చి స్వీట్లు పంచారు. గ్రామంలో ఇంటింటా తిరిగి ఎన్నికల మేనిఫెస్టో అందరికీ తెలుపుతామని గ్రామ నాయకులు పేర్కొన్నారు.

**సదాశివునిపాలెంలో సంబరాలు**

సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామములో కెసిఆర్, ఎమ్మెల్యే సండ్ర కి ఫస్ట్ లిస్టులో బి ఫార్మ్ ఇచ్చిన సందర్భముగా, సామాన్య ప్రజలు సైతం సంతోషించ దగిన మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా టపాసులు కాల్చి, మిఠాయి లు పంపకం చేసినారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు మందపాటి సూరప్రకాష్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుంబూరు దామోదర్ రెడ్డి , ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు , పర్స కృష్ణ, జంజునూరి శివ కృష్ణ, ముసిపట్ల సాంబశివరావు, కందుకూరి కృష్ణయ్య, రమేష్, కిష్టా శివ ప్రసాద్, సాకి కొండలు, గద్దల నారయ్య, గ్రామ పెద్దలు, బీమసింగ్ పాల్గొన్నారు.

# గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ ప్రారంభించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి



**సత్తుపల్లి, అక్టోబర్ 15(మనం న్యూస్):** ఆర్టీసీ ఉద్యోగులు దసరా, దీపావళి క్రిస్మస్, సంక్రాంతి పండుగలను చాలెంజ్ గా తీసుకుని ప్రయాణికులను వారి స్వగ్రామాలకు క్షేమంగా చేరవేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. ఆదివారం ఎండి సజ్జనార్ సార్ ఆదేశాల మేరకు డిపో ఆవరణలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ లోగో తో కూడిన జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ 15 అక్టోబర్ 2023 నుండి 22 జనవరి 2024 వరకు వందరోజుల టిఎస్ఆర్టిసి పండుగ అని, ఈ పండుగ రోజులలో ప్రయాణికులకు శుభవంతమైన ప్రయాణాన్ని అందిస్తూ అత్యధిక ఆలయాన్ని అర్జించే విధంగా ఉద్యోగులందరూ కూడా సమిష్టి కృషితో పనిచేసి పండుగ ప్రయాణికులను క్షేమంగా లాభంగా వారి వారి స్వగ్రామాలకు చేర్చాలని ఆమె సూచించారు. అభి నహి తో కబీ నహి, బస్ బరో అనే నినాదంతో ఉద్యోగులందరూ పనిచేస్తూ సంస్థ బంగారు భవిష్యత్తుపై బాటలు వేసుకునే విధంగా ప్రయత్నించాలని ఆమె కోరారు. యాజమాన్యం ఇటీవల ప్రవేశపెట్టిన అన్ని ఛాలెంజ్లను విజయవంతం చేసిన విధంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ను కూడా విజయవంతం చేయాలని ఆమె కోరారు. శబరిమలై భక్తుల సౌకర్యం సూపర్ లగ్జరీ బస్సులను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అయ్యప్ప స్వాములు ఎవరికైనా బస్సులు కావలసినచో సత్తుపల్లి డిపోలో సంప్రదించవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్ సాహితి ,రెడ్డి, 3 సుబ్బారావు, ఏడీసీలు బాలస్వామి, వెంకటయ్య, కాంతారావు, తిరుపతయ్య అధిక సంఖ్యలో ఉద్యోగుల పాల్గొన్నారు.

# అధిష్టానం అవకాశం ఇస్తే సత్తుపల్లి నుంచి పోటీ చేస్తా

### దివంగత మాజీ ఎమ్మెల్యే కత్తుల శాంతయ్య కుమార్తె కత్తుల అరుణ



**సత్తుపల్లి, అక్టోబర్ 15(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కత్తుల అరుణ అన్నారు. ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే కత్తుల శాంతయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలేరులో పోటీ చేసి వరుసగా మూడు సార్లు గెలిచారని, ఆయన రాజకీయ వారసురాలిగా తాను సత్తుపల్లి నుంచి పోటీ చేయాలని గత నెలలో దరఖాస్తు సమర్పించినానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలను తెలిసిన వ్యక్తిగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి మరింత కృషిచేసి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, ఇప్పటికే ఖమ్మంలో నడుస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలతో పాటు సత్తుపల్లి కి కూడా విస్తరించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటానని తెలిపారు.

## పెద్దమ్మ తల్లికి ఎంపీటిసి ప్రత్యేక పూజలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 15(మనం న్యూస్):**

నేలకొండపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాల పండుగ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# బి ఫామ్ అందుకున్న సండ్ర



**సత్తుపల్లి, అక్టోబర్ 15(మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి బీఫామ్ మొదటి జాబితాలో భాగంగా హైదరాబాదులో తెలంగాణ భవనం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం బీ ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మరోసారి సండ్ర వెంకట వీరయ్య కి ఓటు వేసి గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు, అనంతరం స్థానిక రింగ్ సెంటర్ నందు ఆనందోత్సవాలతో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సొసైటీ చెర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య,బీఆర్ఎస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు మెన్కార్ రఫీ, పలువురు వార్డ్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి జాబితాలోనే బీ ఫాం అందుకున్న కందాళ



**కూసుమంచి, అక్టోబర్ 15(మనం న్యూస్):** తొలి జాబితాలోనే మొట్టమొదటిసారిగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అందుకు న్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా టపాసులు కాల్చి తమ హర్షం వ్యక్తం చేశారు. కందాలని గెలిపించడమే తన కర్తవ్యమని ప్రమాణం చేశారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టో పై సండ్ర హర్షం



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** తెలంగాణలో నవంబర్ ముప్పై తారీఖున జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని, అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉంది అని సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు.. తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కేసీఆర్ బీమా పథకం కింద రూ.5 లక్షలు బీమా ఇవ్వడం..ప్రతి ఒక్క కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామనడం, ప్రతి పేదింటి మహిళకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పేదల పట్ల మహిళల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసరాను రూ.5 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచడం అభాగ్యులకు ఆర్థిక భరోసానివ్వడమే అని ఆయన ఉద్ఘాటించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పంటపెట్టుబడి సాయాన్ని రూ.16వేలకు పెంచడం కూడా మరోకసారి రైతాంగం పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న శ్రద్ధకు ఉదాహరణ అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను, మహిళలను ,అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కేసీఆర్ కార్యదక్షతను తెలియజేస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.

## పోలీసుల తనిఖీలలో పట్టుబడిన

**...12 కేజీల ఎండు గంజాయి ...విలువ సుమారు మూడు లక్షలు**

**మధిర, అక్టోబర్ 15(మనం న్యూస్):** మధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్వి కాంప్లెక్స్ దగ్గర 14వ తేదీ రాత్రి 08:00 గంటల సమయంలో టౌన్ ఎస్ఐ రాజేష్, సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా ఒక మహిళ అనుమానాస్పదంగా బ్యాగుతో ఉండగా ఆ బ్యాగును తనిఖీ చేయగా 12 కేజీల ఎండు గంజాయి పట్టుబడింది. గంజాయితో పట్టుబడిన మహిళను విచారించగా తన పేరు అనిత ప్రతన్ భర్త కైలాస్, వయస్సు: 34 సంవత్సరాలు, ఒడిశా రాష్ట్రం తెలిసింది. మధిర ప్రాంతంలో గంజాయిని అమ్ముకునేందుకు వచ్చినట్లు ఆమె తెలియజేసింది. పట్టుబడిన గంజాయి తో పాటు మహిళలను పోలీస్ స్టేషన్ కు తరలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అంకమ్మ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం చేరు మాదారం గ్రామంలో అంకమ్మ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 15 నుండి 23 వరకు జరుగుతాయని, ఇట్టి టోర్నమెంట్ కు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అంకమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల శేఖర్. పగిడిపత్తి శ్రీను, ఈవురి శ్రీనివాస్ రెడ్డి ,పరిమి రాంబాబు ,బాడిస రవికుమార్, మారుతి కోటి ,గుండ్ల విజయ్, అంకమ్మ యూత్ సీనియర్ క్రీడాకారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల సావిత్రమ్మ పలువురి నివాళులు



**నేలకొండపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన మల్లెల సావిత్రమ్మ పార్థివ దేహానికి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని వీరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ,పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పది వేల ఆర్థిక సహాయం చేశారు. నివాళులర్పించిన వారిలో నాచేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ళ రవి, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్ ,గ్రామ వార్డు మెంబర్ దరావత్ ప్రేమ్ కుమార్, గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకల లింగయ్య, కొత్త పుల్లయ్య, కాకుమాని నాగేశ్వరావు, కాలపంగు వీరబాబు (టైసన్) గోగుల రామారావు ,గోగుల శ్రీను, నెమలి నాగరాజ్ ,గోగుల శేఖర్, ఇనుకొండలక్ష్మణ్, గొగుల వెంకయ్య ,చట్టు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**దమ్మపేట, అక్టోబర్ 15(మనం న్యూస్):** దసరా శరన్నవాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ పాడు శ్రీ విజయదుర్గా అమ్మవారి ఆలయం లో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలి రోజున స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ పురోహితులు సింహాద్రి నాగేశ్వరరావు, కేతిముక్కల పవన్ శర్మ,, తేజ, మారుతి శర్మ ల ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భవానీ మాలదరులకు, భక్తులకు ప్రతిరోజూ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది అని, ప్రతిరోజూ కుంకుమ పూజలు, హోమాలు జరుగుతాయని ఆలయ నిర్మాణ దాతలు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు తెలియజేశారు. ఈ సందర్భంగా మందలపల్లి గ్రామం సాయిరాం నర్సరీ యజమాని వాసిరెడ్డి కృష్ణ, రాజీ దంపతులు అమ్మవారి నిత్యపూజకు అవసరమయ్యే ఇత్తడి కలశాల ను సూర్యనారాయణ కు అంద జేశారు.కార్యక్రమం లో గంటా శశి కిరణ్, యలవర్తి రాజా, అడపా వేణుగోపాల్ , భవాని మాలదారులు భక్తులుపాల్గొన్నారు.

## గాంధీనగర్ సమస్యలు పరిష్కరిస్తాం
### కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 15(మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ గ్రామస్తులు ఆదివారం కాంగ్రెస్ నాయకులకు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి తాము ఇక్కడ ఉంటున్నామని చాలాసార్లు ఎమ్మెల్యే మాకు మాట ఇచ్చి రోడ్లు, కరెంటు స్తంభాలు, మంచినీటి పైపులైను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఏమ్మెల్యే రేగా కాంతారావు గాంధీనగర్ వచ్చినప్పుడు అడిగితే ఏమో నాకు గుర్తు లేదని అన్నారు. మా దగ్గర ఉన్న వీడియోలు ఫోటోలు కూడా చూపించిన మాకు రోడ్డు శాంక్షన్ చేయలేదని చెప్పుకొని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మార వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... మీకు రోడ్డు సమస్య ఉన్నది, కరెంటు స్తంభాలు లేవు, సరైన మౌలిక వసతులు లేవని.. మంచినీటి సమస్య కూడా ఉన్నదని కొన్ని రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది, మీకున్న ప్రతి సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాట ఇచ్చి తప్పిన ఎంఎల్ఏ ని మీ ఓటు తో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటేశ్వర రెడ్డి, యారం పిచ్చిరెడ్డి,మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు , యువకులు కళ్యాణ్, ఈశ్వర్, గంటా మల్లికార్జున్, శ్రీను, వెంకటేశ్వర్లు దితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళల పాత్ర కీలకం..
### –దిశా జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ



**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్) :** మహిళలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ అన్నారు. ఆ సంస్థ చైర్మన్ బివి రాజు ఆదేశాలనుసారం ఆదివారం మండలంలోని రాళ్ల గూడెం గ్రామంలో మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని చట్టాలు వచ్చినా ఎక్కడో చోట మహిళలకు అన్యాయాలు,అక్రమాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. సమాజంలో ఓ విప్లవాత్మకమైన మార్పు రావాలని, కచ్చితంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూజల లక్ష్మి, కుసుమ, సత్యవతి, కుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## బీఫామ్ అందుకున్న తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, అక్టోబర్ 15( మనం న్యూస్):** తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు కు బి ఫాం అందుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## బిఫామ్ అందుకున్న హరిప్రియ నాయక్
### ఇల్లందులో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు





**ఇల్లందు, అక్టోబర్ 16 (మనం న్యూస్):** హైదరాబాద్‌లో కేసీఆర్ చేతుల మీదుగా హరిప్రియ నాయక్ బి ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ నేతృత్వంలో భారీ సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం దిండిగల రాజేందర్ మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ఇన్చార్జ్ సుధీర్ తోతల, 3 వార్డ్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరావు,2వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి,15వార్డ్ కౌన్సిలర్ చీమల సుజాత,16వార్డ్ కౌన్సిలర్ గిన్నారపు రజిత, తెలంగాణ బొగ్గు గని కార్మిక ఉపాధ్యక్షుడు రంగనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు లాల్ సింగ్ , ఇల్లందు మండలప్రధానకార్యదర్శిఖమ్మంపాటి రేణుక, పట్టణ కమిటీ, ఎస్.కె అబ్దుల్ నబి, ఎస్కె యాకూబ్, ఎస్ కే పాషా, పట్టణ నాయకులు, గిన్నారపు రవి, సామల రవితేజ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జ్ గిన్నారపు రాజేష్, ఆర్గనైజర్ సెక్రెటరీ సనా రాజేష్, ప్రచార కార్యదర్శి రాచపల్లి శీను, కోఆప్షన్ సభ్యులు మసూద్ రబ్బు, ఘాజి, ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు గంద్రతి చంద్రావతి, నారాయణమ్మ, మదర్ బీ. మైనార్టీ నాయకులు ఎస్.కె చాంద్ పాషా యువజన నాయకులు రాజూరి , వైశ్యాక్, గడ్డి శీను, తుంగపల్లి మహేష్, ఈదుల ముత్తయ్య,సుమన్, మండల నాయకులు మలుసురు, కవిత,రాజేశ్వరి. త్రివేణి, గుదిబండ శ్యామ్, సుమన్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు....

## జోరుగా హుషారుగా బట్టా విజయ్ గాంధీ ప్రచారం



**బూర్గంపహాడ్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీబట్టా విజయ్ గాంధీ ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే తెలంగాణ ప్రజానీకానికి అమలు చేయబోయే పలు అభివృద్ధి–సంక్షేమ పథకాలైనమహాలక్ష్మి...మహిళలకు ప్రతినెలా 2500/–500/– లకే గ్యాస్ సిలెండర్ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణంరైతు భరోసా...ప్రతిఏటా15000/–రైతులకు–కౌలు రైతులకు12000/–వ్యవసాయ కూలీలకువరిపంటకు 500/– బోనస్గృహజ్యోతి...ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ఇందిరమ్మ ఇండ్లుఇల్లు లేనివారికి ఇంటిస్థలం5లక్షలు ఉద్యమకారులకు 250 చ.గ.ల ఇంటిస్థలంయువ వికాసం...విద్యార్థులకు 25 లక్షల వరకు విద్యాభరోసా కార్డు అలాగేప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్చేయూత 4000/– ల వరకు నెలవారీ పింఛన్లు10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమాలాంటి తదితర అంశాలను గ్రామగ్రామాన ఇంటింటికి గడపగడపకూ వివరించారు. పలు గ్రామాలకు చెందిన కుటుంబాలను మండల కాంగ్రెస్ యంత్రాంగం సహకారంతో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### పార్టీ కార్యకర్త కుటుంబానికి
## అండగా నిలిచిన కాంగ్రెస్..
### ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ చందా సంతోష్ కుమార్..



**కరకగూడెం, అక్టోబర్ 15 (మనం న్యూస్):** కరకగూడెం మండలం, పద్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెర్ప నాగార్జున అబ్బాయి చెర్ప జితేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్.చందా సంతోష్ కుమార్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశదిన కర్మలకు నిమిత్తం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని, వారి కుటుంబాల్లో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ఎటువంటి కష్టం వచ్చిన ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు బషీరుద్దీన్ , కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శిలు షేక్ రఫీ, చందా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బోడ రమేష్ మండల నాయకులు కోరగట్ల విశ్వనాథం, పడిగా అశోక్, గోగ్గలి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్

## ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తాం

**తొర్రూరు, అక్టోబర్ 15 ( మనం న్యూస్):** ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తామని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు.తొర్రూరు డిపో కండక్టర్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో తాజాగా మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం డివిజన్ కేంద్రంలో డీఎం పరిమళ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారికి 20 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ...కండక్టర్లు డ్రైవర్ల సహకారంతో తొర్రూరు డిపోను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.సంస్థ లాభాల్లో నడవడానికి వారి కృషి ఎంతో ఉందన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఇకపై సంస్థ లాభనష్టాలు, సంస్థ ఆదాయంతో నిమిత్తం లేకుండానే ఉద్యోగుల బాగోగులకు ప్రభుత్వం నుంచి భరోసా లభించనుందని తెలిపారు.కార్యక్రమంలో ఏడీసీ మల్లికార్జున్, బానోతు నారాయణ, జిలుకర యాదగిరి, ఆర్టీసీ సిబ్బంది జి. రమేష్, పుల్లయ్య, సిహెచ్ స్వామి , యాకయ్య పాల్గొన్నారు.





## ప్రారంభమైన దుర్గా శరన్నవరాత్రులు

**గార్ల, అక్టోబర్ 25(మనం న్యూస్):** మండల కేంద్రంలోని సమతా స్కూల్ ఏవిఆర్ ఫంక్షన్ హాల్ ప్రక్కన భవాని సమేత రామలింగేశ్వర ఆలయంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలు ఆదివారం నుండి ఈనెల 24 మంగళవారం వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి అష్టోత్తర సహస్రనామార్చన లలిత సహస్రనామరుచన అభిషేకము మహిళల కుంకుమ పూజలు సరస్వతి దేవి అవతారం రోజున అక్షరాభ్యాసం మంగళ నిరాజనం మహర్నవమి రోజున చండీ హోమం నిర్వహించబడునని అలాగే ఈనెల 25వ తారీకు బుధవారం నాడు ఉదయం 11 గంటల నుండి అమ్మవారి ఉద్వాసన ఊరేగింపు నిమజ్జన కార్యక్రమం జరుగునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని దుర్గా మాత కృపకు పాత్రులు కాగలరని అయా మండపాల ఆలయ అర్చకులు తెలిపారు. దుర్గాదేవి భక్తులు శ్రీ భవానీ దీక్ష కంకనాధారణ చేపట్టారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా సంబరాలు

**చర్ల, అక్టోబర్ 15 (మనం న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదివారం మేనిఫెస్టో ను విడుదల చేసిన సందర్భంగా చర్ల మండలం బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రస్తుతం కొనసాగిస్తున్న పలు పథకాల పరిధిని పెంచేలా, లబ్ధిదారులకు మరింత మేలు జరిగేలా పలు అంశాలను టిఆర్ఎస్ మేనిఫెస్టో లో పొందుపరిచారని. అంతేకాకుండా కొన్ని కొత్త హామీలను కూడా ఇందులో చేర్చారని అన్నారు. మండల కార్యదర్శి పోలిన లంకరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ అభివృద్ధి దిశలో సాగుతుందని. ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ కొట్టేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజలంతా బిఆర్ఎస్ ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, తోట మల్ల రవి, బోళ్ల వినోద్, కుప్ప నిరంజన్, రామగిరి అరుణ్, గణేష్, రావుల కిషోర్, సందీప్,సంతోష్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు తదితరులు పాల్గొన



## ఎన్నికల నియమాలను ప్రజలు అతిక్రమించొద్దు...

### –దాట్లలో డి ఎస్పీ వెంకటేశ్వర బాబు ప్రజలకు అవగాహన

**దంతాలపల్లి, అక్టోబర్15 (మనంన్యూస్) :** మండలం దాట్ల గ్రామంలో ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో పలు బెల్టు షాపుల పై రైడింగ్ చేసిన అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డి ఎస్పీ వెంకటేశ్వర బాబు,సి ఐ సత్యనారాయణ పాల్గొని ఎన్నికల కోడ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు ముఖ్యంగా గ్రామాల్లో,అక్రమంగా మద్యం,గుడుంబా సరఫరా చేస్తూ, అమ్మకాలు జరిపితే అట్టి వ్యక్తుల పై కేసులు నమోదు అవుతాయని అన్నారు ఎన్నికల సమయంలో ఇష్టానుసారంగా రాత్రిపూట తాగి గొడవలకు దిగిన గుంపులు గుంపులు గా తిరిగినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకున్న కఠిన మైన కేసులనమోదు అవుతాయని అన్నారు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఎన్నికలు సమీపిస్తుండగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సోదరభావం మెలగాలని అన్నారు, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని సూచించారు,ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే పోలీస్ స్టేషన్ కు తెలియ పరిచి ప్రజలు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




## ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు

**దంతాలపల్లి, అక్టోబర్ 15 (మనంన్యూస్) :** ఆదివారంమహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ అకాడమీ మరియు శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ యువ కవి పున్నమి వెన్నెల రచయిత చిర్ర సతీష్ సహకారంతో ఘనంగా ఎపిజె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ అకాడమీ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ యువ కవి పున్నమి వెన్నెల రచయిత చిర్ర సతీష్ సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు శ్రీ చిర్ర లింగన్న హాజరై అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ అకాడమీ వ్యవస్థాపకుడు ప్రముఖ యువ కవి పున్నమి వెన్నెల రచయిత చిర్ర సతీష్ మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ జీవితం అందరికీ ఆదర్శం అని పేద కుటుంబంలో పుట్టి ప్రతిభతో అత్యున్నత శిఖరాలు అధిరోహించిన అబ్దుల్ కలామ్ ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.కలామ్ కలగన్న సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.దేశం అంటే భారత దేశం పౌరులు అంటే భారతీయులు అనే విధంగా మనం తయారు కావాలని ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలువాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సోమారపు నవీన్ కుమార్ ,నేను సైతం యూత్ అధ్యక్షుడు కొక్కు ఓంకార్,సభ్యులుశాంతి కుమార్,శ్రీకాంత్,ప్రెస్ మీడియా ప్రతినిధులు కన్న కరుణాకర్,లక్కీ మొబైల్స్ మార్త శ్రీనివాస్,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు



## డెంగ్యూ కాటుకు చిన్నారి బలి

### మన్యంలో విష జ్వరాల ప్రవాహం



**ఆళ్లపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్):** డెంగ్యూ జ్వరం బారిన పడి రెండు సంవత్సరాల బాలిక మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాయిలంక గ్రామానికి చెందిన తాటి రవి-సుజాత దంపతుల కూతురు స్మృతి గ్రేస్సీ(3) గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతుండడంతో పాపను 12వ తారీకు ఆళ్ళపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారని,అక్కడ వైద్యాధికారి పరీక్షలు నిర్వహించగా డెగ్యూ పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో చికిత్స అందించి అందులో అందించడం జరిగిందని, ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి పాపకు ఆరోగ్య పరిస్థితి బాలేక ఇబ్బంది పడటంతో ఆదివారం వేకువజామున హుటాహుటిన తల్లిదండ్రులు పాపను కొత్తగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారని,అక్కడి వైద్యులు వైద్యం అందిస్తుండగా ఆదివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో పరిస్థితి విషమించడంతో చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ ఇంటి కంటి పాపగా అల్లరి ముద్దుగా చూసుకుంటున్న చిన్న కూతురి మృతితో తల్లిదండ్రులు, బంధువులు గ్రామస్తులు కన్నీటి పర్యంతం అవ్వడంతో రాయిలంక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బూర్గుగూడెం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

### –డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 15: (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు ప్రాంతమైన ఎర్రగుంట ప్రధాన కూడలిలో మండల పలు రాజకీయ పార్టీ నాయకులతో ఆదివారం స్థానిక ఎస్సై షాహిన ఆధ్వర్యంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ మాట్లాడుతూ... సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని తప్పుడు సందేశాలు,రాజకీయ విద్వేష కర పోస్టులు, రెచ్చగొట్టే ఆరోపణలు చేస్తూ ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా సరిహద్దు ప్రాంతమైన బూర్గుగూడెం చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల కోడ్ తో అక్రమ మద్యం, నగదు తరలింపు నియంత్రణ లో భాగంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, చంద్రుగొండ ఎస్ఐ మాచినేని రవి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.